# మాయమైన మమ్మీ

ఫోన్ గంట గణగణమ్రోగింది.

నేషనల్ మ్యూజియం క్యూరేటర్ ప్రతాప్ రిసీవర్ అందుకున్నాడు.

"సార్ నేను వాచ్‌మన్ రాముల్ని మాట్లాడుతున్నాను. మ్యూజియంలో మమ్మీ కన్పించడంలేదు" కంగారుగా వినిపించింది అవతలి కంఠం.

"ఏమిటి నువ్వనేది. ఏమైనా దొంగతనం జరిగిందా?"

"నాకంతా అయోమయంగా ఉందిసార్. మమ్మీ ఉంచిన పెట్టెమూత తిరగేసి ఉంది. లోపల ఉండాల్సిన ఈజిప్షియన్ మమ్మీ దేహం కనిపించడం లేదు. వెనకవైపు తలుపు దగ్గరగా వేసి ఉంది.'

"వేరేయేమైనా పోయాయా?"

"ఏమీ పోయినట్లనిపించడంలేదుసార్"

"సరే. నువ్వక్కడేవుండు నేనిప్పుడే వస్తున్నాను"


"చిత్తం"' ఫోన్‌పెట్టేశాడు రాములు.

* * * *

మరో అరగంటలో ప్రతాప్ మ్యూజియం చేరుకున్నాడు. ఆయన్ని చూస్తూనే కంగారుగా ఎదురువెళ్ళాడు రాములు.

"ప్రొద్దున్నే ఎనిమిదిగంటలకే నా డ్యూటికి వచ్చానయ్యా. అలవాటుచొప్పున ఒక రౌండ్ కొట్టబోయే సరికి వెనకవైపు తలుపు ఓరగా ఉన్నట్లనిపించింది. తోసిచూసేసరికి గడియ లేదోమో బార్లా తెరుచుకొంది. వెంటనే కంగారుగా లోపలికి పోయిచూస్తే మమ్మీ పెట్టెమూత తిరగబడి కనిపించింది." అంటూ చెప్పుకుపోతూ వెనకవైపుగా దారితీశాడు రాములు. అటూ ఇటూ చూసుకుంటూ మౌనంగా అతన్ని అనుసరించాడు ప్రతాప్.

"రాత్రి గూర్ఖా కాపలావున్నాడుగా?" అన్నాడు ప్రతాప్.



"ఉన్నాడు సార్. నేను వచ్చాకనే వెళ్ళిపోయాడు" అన్నాడు రాములు. ఎదురుగా కనిపిస్తున్న వెనుకవైపు తలుపును చూపిస్తూ "అదుగోనండయ్యా ఆ తలుపు అలాగే కొంచెం ఓరగా దగ్గరికి వేసి ఉంది. మామూలుగా దానిని లోపల్నుంచి గడియవేస్తాం" అన్నాడు రాములు.

ప్రతాప్, అతని వెంట రాములు లోనికి ప్రవేశించారు. పెద్ద పెద్ద అంగలతో మమ్మీని ఉంచిన టేబుల్ వద్దకు వెళ్ళారు. రాములు చెప్పినట్లు పై మూత తిరగబడి ఉంది. లోపనల దేహం లేదు. పెట్టె ఖాళీగా ఉంది. చుట్టుప్రక్కల ఉన్న వస్తువులన్నీ ఎక్కడివక్కడే ఉన్నట్లుగా అనిపిస్తోంది.

అప్పటికి 9.00 గంటలు కావస్తోంది. నేషనల్ మ్యూజియం తెరిచే సమయం అవుతోంది. సిబ్బంది అంతా ఇంక ఒక్కొక్కరే వస్తారు. రాముల్ని బయటి ఉంచి అసిస్టెంట్ క్యూరేటర్ రాగానే తనవద్దకు పంపమని చెప్పిపంపాడు.

మరో పది నిమిషాలులో మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ రమేష్ మరికొంతమంది సిబ్బంది రావడంతో మ్యూజియం తెరిచారు. ప్రతాప్ చెప్పిన ప్రకారం రాములు, రమేష్‌ని ప్రతాప్ దగ్గరకి పంపాడు.

ప్రతాప్ విషయం సూక్ష్మంగా చెప్పి, మ్యూజియం తలుపులు మూసివేయమనీ ఆ రోజు మ్యూజియంకి సెలవు ప్రకటించి రమ్మని పంపాడు రమేష్‌ని.

ఆ విధంగానే చేసి వచ్చాడురమేష్.

"రమేష్ గారూ మన స్టాఫ్ అసిస్టెంట్లను తీసుకుని, క్యాటలాగ్ ప్రకారం మ్యూజియంలో ఉండాల్సినవన్నీ ఉన్నాయో లేదో చెక్‌చేయండి. మమ్మీ మాయమైన విషయమైతే నిర్ధారణ అయింది. కనుక పోలీసులకు రిపోర్టు చేస్తాను" అంటూ లేచాడు.

* * * *

పోలీసులకు రిపోర్టు అందిన వెంటనే ముందు జాగ్రత్తచర్యగా వాళ్ళు దేశంలోని విమానాశ్రయాలనూ, నౌకాశ్రయాలనూ, కస్టమ్స్ కార్యాలయాలనూ, దొంగలెవరూ ఆ మమ్మీని దేశంనుంచి తరలించుకు పోకుండా వుండేటందుకు, వైర్‌లెస్ మెసేజి ద్వారా హెచ్చరించారు. ఆ వెంటనే పోలీస్ ఇన్‌స్పెక్టర్ తన సహాయకులతో మ్యూజియంకు హుటాహుటిన బయలుదేరి వచ్చారు.

పోలీసులు మ్యూజియం అంతా కలియవెదికారు. కాని ఎక్కడా మమ్మీ జాడలేదు. అయితే మమ్మీ ఉంచిన బల్ల దగ్గర్నుంచి, వెనుక ద్వారం వరకు, కాళ్ళకు గుడ్డలు కట్టుకొని నడిచివెళ్ళినట్లుగా అడుగుల జాడలు ఉన్నాయి. ద్వారం అవతల మట్టినేల ఉండడం వల్ల అడుగుల జాడలేవీ కనిపించడం లేదు.

ఇన్‌స్పెక్టర్ ఆ గుర్తులను ఫోటో తీయించి, తర్వాత ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వేసి వాటి ముద్రలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఆ సంఘటన గురించి, అందుకు సంబంధించిన మ్యూజియం సిబ్బంది అందరి దగ్గరనుంచీ, క్యూరేటర్ ప్రతాప్‌తో సహా, స్టేట్‌మెంట్స్ తీసుకున్నాడు.

ఈ తతంగం అంతా పూర్తి అయ్యే సరికి మధ్యాహ్నం మూడుగంటలు దాటింది. ఆ తర్వాత పోలీసు సిబ్బంది వెళ్ళిపోయారు. వారు వెళ్ళిపోయాక ప్రతాప్ తన ఛేంబర్‌లోకి వచ్చి సీట్లో కూర్చున్నాడు. ఆయన ముఖం గంభీరంగా ఉంది. అతని మస్తిష్కం ఆలోచనలతో బరువెత్తిపోయింది.

కొంచెం సేపట్లో రమేష్ కూడా వచ్చి ప్రతాప్ ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"ఈ దొంగతనం చాలా విచిత్రంగా ఉంది. అసలు మమ్మీని ఎత్తుకుపోయి ఏం చేసుకుంటారో తెలీదు. పైగా వాళ్ళు ఆ దేహం ఉన్న పెట్టెను ఎందుకు వదిలేశారో అసలు అర్థం కావడంలేదు." అన్నాడు రమేష్.

"అలా అనడానికి వీలులేదు ఎందుకంటే మన మ్యూజియంలో వున్న ఈ మమ్మీ చాలా విలువైనది. ఇది ఏడువేల సంవత్సరాల క్రితం ఈజిప్టును పాలించిన రెండవ రామేశ్ కుటుంబ సభ్యులలో ఒకరిది. నిజానికి మన మ్యూజియం ఏమంత పెద్దది కాకపోయినా, అతి ముఖ్యమైన ఈ మమ్మీ వున్న కారణంగా మన మ్యూజియానికి ఒక ప్రత్యేకస్థానముంది. అందువల్ల దీనిని ఎవరైనా దొంగిలించాలని ప్రయత్నించడంలో ఆశ్చర్యంలేదు. పైగా కొందరు మమ్మీల దేహాలలో అమూల్యమైన వజ్రాలు, రత్నాలూ ఉంటాయని అపోహపడుతుంటారు. వాటికోసమైనా ఎవరైనా ఈ పనికి పూనుకుని ఉండవచ్చు."అన్నాడు ప్రతాప్ కళ్ళు మూసుకుని వ్రేళ్ళతో నుదురు నొక్కుకుంటూ.

"దొంగలు లోపలికి ఎలా వచ్చారనేది ప్రశ్న. బయటి తలుపులు తాళం వేసే ఉన్నాయి. మరి ఎలా వచ్చారో." అన్నాడు రమేష్.

"దొంగలు అనడానికి వీలులేదు. మనకి కనబడ్డది కేవలం రెండు పాదాల ముద్రలు మాత్రమే.

మన జీవితకాలంలో ఇది సాధ్యమా?''

"మన ప్రస్తుత పరిజ్ఞానం ప్రకారం ఇది అసాధ్యం. అయితే ఆత్మ ఉనికిని విశ్వసిస్తే ఇది సంభవమేననిపిస్తుంది. ఆత్మ సూక్ష్మమైన వెలుగురూపంలో ఉంటుందని మన శాస్త్రాలు చెప్తున్నాయి. శరీరం నుంచి ఆత్మను వేరుచేసుకోగలిగి తిరిగి శరీరంలోనికి ప్రవేశింపగలిగే విద్యను నేర్చుకో గలిగితే, కాంతివేగంతో సుదూరనక్షత్రమండలాల మధ్యకూడా ప్రయాణంచేయగలగవచ్చు. వారిలోకంలో ఒకదేహం, ఈలోకంలో ఒకదేహం భద్రపరుచుకుని ఉంటే కావలసినపుడు వాటిలో ప్రవేశించి బాహ్యాజీవితం గడపవచ్చు. నానమ్మకం ప్రకారం ఈ ఈజిప్షియన్ మమ్మీలు ఆవిధంగా భద్రపరచబడిన దేహాలే. వాటిలోకి ఆత్మలు ఎపుడైనా ప్రవేశించి ఆ దేహాలుతిరిగి జీవించవచ్చు. సృష్టిలో అసాద్యమైనదేదీ లేదు. మన అవగాహనలో లోపం ఉండడం వల్లే సృష్టిరహస్యాలను అర్ధం చేసుకోలేకపోతున్నాం.'' - కొంచెం ఆవేశంగా చెప్పుకుపోయాడు మురళి.

"అయితే మనఅంతరిక్ష యాత్రలలో కూడ ఈపరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవచ్చుగా'' అన్నాడు ప్రతాప్.

"తప్పకుండా అయితే ఆధునిక విజ్ఞానం ఆత్మల ఉనికిని విశ్వసించడం లేదు కనుక ఆ దిశగా పరిశోధనలు జరగడంలేదు. కాని జీవవ్యాపారాలను స్థంభింపజేసి సుదీర్ఘ అంతరిక్షయాత్రలను నిర్వహించే ప్రయత్నాలను చేస్తున్నారు మన శాస్త్రజ్ఞులు అమెరికాలోని నాసాకేంద్రంలోని శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనలలో అనేక జీవరాసులు ఒక క్రమపద్ధతిలో తమ జీవితకాలాన్ని పొడిగించుకుంటున్న విషయం కనిపెట్టారు ఈ ప్రక్రియను 'హైబెర్‌నేషన్' అంటారు. ఉదాహరణకి ధృవప్రాంతాలలోని కొన్ని జీవరాసులు చలికాలంలో దీర్ఘనిద్రలోకి వెళ్లిపోతాయి. తిరిగి వేసవివచ్చినప్పుడే అవి చైతన్యవంతమవుతాయి. అలాగే కొన్ని కీటకాలు అనుకూలంగాలేని కాలంలో తమ చుట్టూ గూడు కట్టుకుని దీర్ఘనిద్రపోతాయి. కాలం అనుకూలించినప్పుడే అవి తిరిగి బాహ్యప్రపంచంలోకి వస్తాయి. అవి దీర్ఘనిద్రలో వున్నంతకాలమూ, వాటి జీవవ్యాపారాలన్నీ పూర్తిగా ఆగిపోతాయి. అన్నివిధాలా అవి చనిపోయినట్లే లెక్క. అందాకా ఎందుకు? గింజలలో జీవం ఉంది కదా! కాని అది నిద్రాణస్థితిలో ఉంటుంది. నేలలో వాటిని పాతి నీరు పోసినప్పుడే - అంటే పరిస్థితులు అనుకూలించినప్పుడే వాటికి చైతన్యం కలిగి జీవం బహిర్గతమవుతుంది. ఇదే విధంగా అంతరిక్ష యాత్రికులను కూడా దీర్ఘనిద్రలోకి పంపి, నెలలు సంవత్సరాలు గడిచాక గమ్యస్థానం జేరాక తిరిగి మేల్కొలిపే ప్రయత్నాలు ఈ నాసాకేంద్రంలో జరుగుతున్నాయి''. అన్నాడు మురళి.

"ఆ లెక్కన అసలు, మనిషి జీవితకాలాన్నే పొడిగించవచ్చుగా?'' అన్నాడు ప్రతాప్ కొత్త ఊహ తట్టిందన్న ఆనందంతో.

"సరిగ్గా చెప్పావు. అది సంభవమే. ఆ.... రామాయణంలో దశరధుడు అరవైవేల సంవత్సరాలపైబడి జీవించినట్లు చదువుకున్నాం జ్ఞాపకం ఉందా?

"అవును జ్ఞాపకం ఉంది.''

"కాని అవన్నీ వట్టి అభూతకల్పనలని మనం కొట్టేస్తాం. సరే... రామాయణం ఎప్పుడో త్రేతాయుగం నాటిమాట. మరి ఈ కలికాలంలో బాబిలోనియాలో దొరికిన శిలాశాసనాల ప్రకారం ప్రముఖుడైన అస్సీరియా

దేశపు రాజైన అసురబనిపాల్ 700 సంవత్సరాలు పైబడి జీవించినట్లు తెలుస్తోంది. అయితే ఆ చక్రవర్తి ఘనతను పెంచే ఉద్దేశంతో కావాలని ఇలా ఉత్ప్రేక్షించారని నేటివారు భావిస్తున్నారు. శాసనాలలోని ఇతర అంశాలను నిజమని నమ్మినప్పుడు ఇది అబద్ధమని ఎందుకు అనుకోవాలి?"

"అంటే వీరంతా తమ జీవితకాలాన్ని పెంచుకోడానికి ఎక్కువభాగం దీర్ఘనిద్రలో గడిపేవారనా?

"అవసరం లేదు. శ్వాసప్రక్రియను క్రమబద్ధం చేయడంవల్ల కూడా జీవితకాలాన్ని పెంచుకోవచ్చు. ఒక మామూలువ్యక్తి నిమిషానికి 15 సార్లు అంటే రోజుకి 21,600సార్లు ఊపిరిపీలుస్తాడు. ఊపిరిద్వారా దేహంలోకి ప్రవేశించే ప్రాణవాయువు నెత్తుటితో సంయోగం చెందుతుంది. ఈ రసాయనిక చర్యవల్ల దేహంలో ఉష్ణరూపంలో శక్తి విడుదలయి, సకల జీవ్యాపారాలు జరగడానికి కారణభూతమవుతోంది. అదే సమయంలో ఉష్ణం వల్ల కొన్నిజీవకణాలు నశించి దేహానికి అరుగుదల ఏర్పడుతుంది. అరుగుదల ఎక్కువైనకొద్దీ అ మేరకు జీవితకాలం తరిగిపోతుంటుంది. శ్వాసప్రక్రియను తగ్గిస్తే అందుకు అనుగుణంగా జీవితకాలం పెరుగుతుంది.

ఈ విషయం తెలిసిన భారతీయ యోగులు ప్రాణాయామం వంటి పద్ధతులద్వారా శ్వాసప్రక్రియను క్రమబద్ధం చేసుకుని జీవితాకాలాన్ని పెంచుకునేవారు. దశరథుడు, అసురబనిపాల్ వంటివారుకూడా ఇదే విధంగా తమ జీవితాన్ని పెంచుకొని ఉండవచ్చు."

"దశరథుడు భారతీయుడు కనుక సరే. మరి అసురబనిపాల్ సంగతి, ఈమ్లేచ్ఛ చక్రవర్తికి కూడా ఈ విద్య తెలిసి ఉంటుందా?"

"తప్పక తెలిసే ఉండవచ్చు. ప్రాచీనకాలంలో భారతీయ విజ్ఞానపు ప్రభావం సోకని ప్రాంతం అంటూ ఏదీ ఈ ప్రపంచంలో లేదు. అసలు "అసురబనిపాల్" అనే పేరు కూడా భారతీయ పదమే. దీని అసలు రూపం "అసురవాణిపాల". అంటే "అసురుల వాక్కును పాలించేవాడు అనగా అసురల అధిపతి' అని అర్థం. "వాణి" "బాని"గా మారింది. సురులంటే దేవతలు, అసురులంటే రాక్షసులన్న విషయం మనకు తెలుసు. ఈ అసురబనిపాల్ రాక్షసరాజన్నమాట."

"విచిత్రం... ఎక్కడినుండి ఎక్కడికి తీసుకుపోయావు." అని ఆశ్చర్యపోయాడు ప్రతాప్.

ఇంతలో ఫోన్ గణగణ మ్రోగింది.

ఫోన్ అందుకున్నాడు ప్రతాప్.

"హలో...సార్.... నేను రమేష్‌ను మాట్లాడుతున్నా సాయంత్రం మ్యూజియం తాళాలు వేసుకుని వెనకతోటలోంచి వస్తుంటే పొదలమధ్య ఆ మమ్మీకి చుట్టిన బట్టలు కుప్పగా పడేసి ఉండడం చూశాను. వాటిని నా దగ్గరే భద్రపరచాను. ఆ తర్వాత మీకు ఫోన్ చేస్తే మీరు బయటకు వెళ్ళారని చెప్పారు. అందువల్ల మళ్ళీ ఇప్పుడు ఫోన్ చేస్తున్నాను." అన్నాడు అసిస్టెంట్ క్యూరేటర్.

"అలాగా..నేను భోజనం చేసి మీ దగ్గరికి వస్తాను. ఈలోగా ఏంచేయాలో నిర్ణయిస్తాను. పోలీసురిపోర్టు ఎలాగూ ఇయ్యాలి నేను వస్తాను. మీరు ఎక్కడికీ వెళ్ళకండి" అని ఫోన్‌పెట్టేసి "మైగాడ్... ఈ మమ్మీ రహస్యం మరింత జటిలం అవుతోంది." అంటూ కుర్చీలో కూలబడ్డాడు.

"ఏమిటి సంగతి?" అని కుతూహలంగా అడిగాడు డాక్టర్ మురళి.

"అసలు మొదటినుంచీ ఈ మమ్మీ వ్యవహారం కొరుకుడు పడకుండా ఉంది. దొంగతనం చేసేవాడు పెట్టెతో సహా చేస్తాడుకాని కేవలం దేహాన్ని మాత్రమే తీసుకుపోడు. పైగా బరువైన ఈ మృతదేహాన్ని భుజాన్నవేసుకుని తీసుకుపోవడం అంతతేలిక కాదు. పైగా భుజంమీద బరువున్నప్పుడు అడుగుల గుర్తులుకూడా ఒత్తుగా ఉంటాయి, కానీ మ్యూజియంలో గుర్తులు మనిషి మామూలుగా తేలికగా నడిచి వెళ్ళిపోయినట్లున్నాయి. ఆ.. మరో విషయం. సందర్శకుల కోసం మేము ఆ మమ్మీకి కుడికాలు బొటనవేలు కనిపించేటట్లుగా కట్లు ఊడదీసి ఉంచాం. మ్యూజియంలో కనిపించిన కాలిగుర్తులలో ఒకకాలుకి పూర్తిగా గుడ్డలు, రెండోకాలికి బొటనవ్రేలుకి తప్ప మిగిలిన భాగానికి గుడ్డలు ఉన్నట్లు ఉన్నాయి. వేలుకనిపించే కాలు కుడికాలే. ఆ కాలి గుర్తులసైజు కూడా మమ్మీ పాదాల సైజంతే ఉంది. వాటిని చూసినప్పుడే నాకు అనిపించింది, ఆ మమ్మీయే నడిచివెళ్ళిపోలేదు కదా! అని. కాని ఆ మాటపైకి అంటే నేను పిచ్చివాడినని నలుగురూ నవ్వుతారని ఊరుకున్నాను. ఏ విధంగా చూసినా ఇది దొంగతనం అనిపించడంలేదు. నువ్వు చెప్పిన విషయాలు విన్నాక ధైర్యంగా మనసులో మాట నీతో అనగలుగుతున్నాను, ఇదిలా ఉండగా ఆ మమ్మీకిచుట్టిన బట్టలు మ్యూజియం వెనుక తోటలో దొరికాయని ఇప్పుడే రమేష్ ఫోన్‌చేసి చెప్పాడు. దీంతో ఇది దొంగతనం కాదన్న విషయం ఖాయీ అయిపోయింది. దొంగిలించిన వారెవరూ బట్టలు తీసేసీ, పెట్టి పారేసి ఎత్తుకుపోరు. ఏమైనా ఈ విషయంకూడా పోలీసులకి రిపోర్టు చెయ్యాలి." ప్రతాప్ వాక్ప్రవాహం సాగిపోయింది.

"నీ ఆలోచనలు నా ఆలోచనల దారిలోనే వస్తున్నందుకు సంతోషం. నా అనుమానం నిజమయ్యేట్లుంది. అదే జరిగితే విజ్ఞానశాస్త్రంలో నూతనాధ్యాయం ప్రపంచచరిత్రలో ఒక మలుపుకు నాంది పలుకుతాయి."అన్నాడు ఏదో ఆలోచిస్తూ మురళి.

"ఏమిటి నీ అనుమానం."

"ఆ మమ్మీ తిరిగి జీవించింది. నా ఉద్దేశప్రకారం పరలోకం నుంచి ఈ మమ్మీ ఆత్మ భూలోకానికి తిరిగి వచ్చింది. ముందుగా తన దేహాన్ని స్వతహాగా భద్రపరచిన పిరమిడ్‌కి వెళ్ళి అక్కడ తన దేహం కనిపించక పోవడంతో ఇక్కడకువచ్చి తనదేహంలో ప్రవేశించి ఉండవచ్చు."

"అదెలా సంభవం? ఆ దేహం ఇక్కడ ఉంటుందని ఎలా ఊహించగలదు?"

'అనేకకాంతి సంవత్సరాల దూరంలో వున్న పరలోకానికి పయనం చేయగల ప్రజ్ఞ సాధించిన మేథావులకు ఈ మాత్రం తెలుసుకోవడం అంత కష్టమా?"

"సరే అలాగే అనుకుందాం. అయితే ఇప్పుడా మమ్మీ ఏమయినట్లు?"

"నా ఉద్దేశ ప్రకారం ఆ మమ్మీ కట్లు ఊడదీసుకుని సూక్ష్మరూపం ధరించి, ఆకాశమార్గం ద్వారా తన పిరమిడ్‌కు వెళ్ళిపోయి ఉండవచ్చు. నా ఆలోచన ప్రకారం ఆపిరమిడ్‌లో ఉన్న ఇతరమమ్మీలు కూడా జీవం పొంది ఉంటాయి. ఎందుకంటే అవన్నీ ఒకే కుటుంబానికి చెందినవి. ఈ విద్యలన్నీ ప్రాచీనకాలంలో వుండేవనిమన శాస్త్రాలు చెప్తున్నాయి."

"ఆ తర్వాత ఏమవుతుంది?"

"ఇన్నివేల సంవత్సరాలలో భూమిమీద ఎన్నోమార్పులు వచ్చాయి. బహుశా ఈనాటి పరిస్థితులు

వాటి మనుగడకు అనుకూలంగా ఉండకపోవచ్చు. అందువల్ల అవి తమకి అనువైన సురక్షితమైన ప్రదేశం వెతుక్కుంటూ పోవచ్చు. లేదా తిరిగిఅనువైన రూపంలో పరలోకాలకు ప్రయాణం కట్టవచ్చు.''

"కాని నీ ఊహలు నిజమో కాదో తేలేదెలా?"

"నా ఊహే కనుక నిజమైనదైతే ఈజిప్ట్‌లోని ఆ పిరమిడ్‌లోని ఇతర మమ్మీలు కూడా మాయమైనట్లు ఈ రోజు రేపో వార్తవస్తుంది." అన్నాడు డాక్టరు మురళి ఒక విధమైన ఆత్మవిశ్వాసంతో.

గడియారం తొమ్మిదిగంటలు కొట్టింది.

"అరే వార్తల సమయం అయింది. రేడియో పెట్తాను." అంటూ లేచి రేడియో ఆన్‌చేసి వచ్చాడు ప్రతాప్.

ఆశ్చర్యం!

ఆనాటి వార్తలలో అత్యంత ప్రముఖమైన వార్త, ఈజిప్టులోని ఒక ముఖ్యమైన పిరమిడ్‌లో వుంచిన మమ్మీలన్నీ పెట్టెలలోంచి బయటికి వచ్చి మాయం కావడం.

సంతోషం, సంభ్రమాశ్యర్యాలతో నోటమాటరాలేదు ప్రతాప్‌కి. కొంచెం తెప్పరిల్లాక "యు ఆర్‌రైట్ అంటూ మిత్రుని గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు.

డాక్టరు మురళి ముఖంలో వేయిదీపాల వెలుగు మెరుస్తోంది.

వార్తలు పూర్తి అయ్యాయి.

"పద.. భోజనం చేసి రమేష్ ఇంటికి వెళ్దాం. తర్వాత జరగవలసిన దేమిటో అక్కడే ఆలోచిద్దాం.' అన్నాడు ప్రతాప్.

"నేనెందుకు? నువ్వు పోయిరా" అన్నాడు మురళి.

"అలా అంటే ఎలా?" అంత పెద్ద సమస్యని ఇంత సులువుగా తేల్చివేసిన నువ్వు లేకుంటే ఎలా?" అన్నాడు ప్రతాప్.

"నామీదున్న అభిమానం వల్లనో , నా తర్కంలోని బలం వల్లనో నా ఊహ నిజమేనని నువ్వు నమ్ముతున్నావు, కాని పోలీసులను ఇతరులను నమ్మించడం అంత సులభం కాదు. వాళ్ళు మనల్ని ఊహాలోకాల్లో విహరించే పిచ్చివాళ్ళుగా జమకట్టారు. వాళ్ళని నమ్మించాలంటే జీవం పొందిన ఆ మమ్మీలు ప్రత్యక్షమై సాక్ష్యం చెప్పాలి. అది జరిగే పనికాదు. అందువల్ల ఈ కేసులు బహుశా పోలీసు ఫైళ్ళలో అపరిష్కృతంగానే ఉండిపోతాయి."- అని భారంగా నిట్టూరుస్తూ అన్నాడు మురళి.

"అందుకుమనమేం జేయగలం? సమస్యను పరిష్కరించగల సాక్ష్యం ముందు పెడ్దాం. దానిని ఉపయోగించుకోవడం మానడం వారి ఇష్టం. పత్రికా ముఖంగా నీ ఆలోచనలను బయటపెట్టు. ఏనాటికైనా వాటిలోని సత్యాన్ని లోకం గుర్తించకపోదు." అన్నాడు ప్రతాప్ మిత్రుని భుజం తట్టూ.

"సరే ...పద.... "అంటూ లేచాడు మురళి.

అవ్యక్తమైన ఆనందం ముఖంలో తాండవిస్తుండగా డైనింగ్ హాల్‌వైపు దారితీశాడు ప్రతాప్.

**ఆదివారం వారపత్రిక, 8-9-1983** ✪

ఇంక లోపలికి రావడానికి మన సిబ్బందే ఎవరైనా సహకరించి ఉండవచ్చు. వెనకవైపు తలుపుకి కావాలని గడియపెట్టకుండా ఉండి ఉండవచ్చు" అన్నాడు ప్రతాప్.

ఆ మాటలకు రమేష్ ఉలిక్కి పడ్డాడు. "అది అసంభవం. ఎందుకంటే ప్రతిరోజూ తలుపుల్ని నేను దగ్గరుండి వేయిస్తాను. పైగా తాళాలు నా దగ్గరే ఉంటాయి. నిన్నకూడా తలుపులన్నీ నేనే దగ్గరుండి వేయించాను." అన్నాడు రమేష్. తనమీద అనుమానం రావచ్చన్న భయం అతని ముఖంలో గోచరించింది. "రొటీన్‌గా జరిగే పనులలో మనం అంత శ్రద్ధ వహించం. తలుపులు వాచ్‌మెన్ వేశాడులే అనుకుంటాంకాని, నిజంగా వేశాడో లేదో నిశితంగా పరీక్షించి చూస్తామా?" అన్నాడు ప్రతాప్.

"లేదు. ఈ విషయంలో నేను ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండను. ఎందుకంటే మమ్మీ వున్న ప్రక్క గదిలోనే అమూల్య వజ్రాల ఆభరణాలు ఉన్నాయి. హాలులోపలికి రాగలిగితే వాటిని దొంగిలించడం కూడా సులువే. అందువల్ల ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చూసి తాళాలు మరీ యిస్తాను" అన్నాడు రమేష్.

"మరి ఆ దొంగలోనికి ఎలా ప్రవేశించినట్లు?"

"అదే నాకూ అర్థం కావడంలేదు. ఒకవేళ ఆ దొంగ కూడా మ్యూజియంను చూడడానికి వచ్చినట్లు వచ్చి ఎక్కడేనా నక్కి ఉన్నాడేమో."

"కావచ్చు. కాని అదే నిజమైతే ఆ దొంగ చెప్పులు లేకుండా వచ్చి అరికాళ్ళకు గుడ్డలు కట్టుకుని వెళ్ళిపోయి ఉండాలి. ఒకవేళ చెప్పులు వేసుకుని వచ్చి వుంటే వాటిని మ్యూజియంలోనే ఎక్కడో వదిలి ఉండాలి. మరి అటువంటివేమీ కనిపించలేదు."

"ఇంత పథకం ప్రకారం వచ్చినవాడు గుడ్డలు కట్టుకునే అవస్థ ఎందుకు పెట్టుకుంటాడు? ఏ రబ్బరు తొడుగులో తెచ్చుకొని సులువుగా వేసుకుని ఉండేవాడు."

"ఏది ఏమైనా ఆ దొంగ ప్రక్కనే వున్న అమూల్యాభరణాలని వదిలి మృతదేహాన్ని మోసుకుపోవడం విచిత్రంగా ఉంది. ఇప్పటికి మనకి అంతా అయోమయంగా వున్నా పరిశోధనలో అసలు రహస్యం బయట పడకపోదు. ఏమైనా ఈ సంఘటనవల్ల మన మ్యూజయం పేరు దెబ్బతింది." అంటూ లేచాడు ప్రతాప్.

రమేష్ కూడా లేచాడు. ప్రతాప్ వద్ద సెలవు తీసుకుని తన సీటుకి వెళ్ళిపోయాడు.

## 2

మ్యూజియంలో మమ్మీ మాయమైన వార్త పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ఆ వార్త డాక్టర్ మురళిని విశేషంగా ఆకర్షించింది. ఆయన యూనివర్శిటీలో లైఫ్‌సైన్సెస్ ప్రొఫెసర్‌గా ఉన్నాడు. 1960లో ఆయన అమెరికాలోని మిషిగన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ జీవశాస్త్రంలో పరిశోధనలు జరుపుతుండేవాడు. ఆయన సభ్యుడిగా వున్న డాక్టర్ల బృందం ఈజిప్షియన్ మమ్మీల మీద ఎన్నో పరిశోధనలు చేసింది. ఎన్నో ఆసక్తికరమైన విషయాలను కనుక్కుంది. అప్పటినుంచీ ఆయనకు మమ్మీలంటే ప్రత్యేకమైన ఆసక్తి ఏర్పడింది. విదేశాలలో వున్న భారతీయ శాస్త్రవేత్తలను స్వదేశానికి తిరిగి రావలసిందిగా పదే పదే భారతప్రభుత్వం చేసిన విజ్ఞప్తులననుసరించి ఆయన స్వదేశానికి తిరిగివచ్చి యూనివర్శిటీలో ఉన్నతపదవిలో

చేరాడు. డాక్టర్ మురళి, క్యూరేటర్ ప్రతాప్‌లు కాలేజీ మేట్స్‌కాకుండా మంచి స్నేహితులుకూడా. వాళ్ళు తరచుగా కలుసుకుంటుండేవారు.

పత్రికలలో మమ్మీవార్త చూసి, విషయాలన్నీ వివరంగా తెలుసుకోడానికి, ఆరాత్రి ప్రతాప్ ఇంటికి వెళ్ళాడు మురళి. కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నాక సంభాషణ అసలు విషయం మీదికి వచ్చింది.

"మమ్మీలు నిజంగా ఎంతో విచిత్రమైనవి. వాటికి సంబంధించిన ప్రతి విషయమూ ఎంతో అద్భుతమైనదే కాకుండా, అభేధ్యమైన రహస్యాలను కలిగినటువంటిదే" అన్నాడు మురళి.

"నిజమే. ఆ మృతదేహాలు ఎన్నోవేల సంవత్సరాలు గడిచినా ఏమాత్రం చెడిపోకుండా ఉండడం అద్భుతమైన విషయం. ఆ దేహాలే కాదు, ఆ నాటి పళ్ళూ, పూలూ, ఆహారపదార్థాలను కూడా చెడిపోకుండా ఎప్పటికీ ఉండేటట్లు చేయగలిగారంటే ఆ నాటి మేధావుల మేధస్సుకు జోహార్లర్పించవలసిందే" అన్నాడు ప్రతాప్.

"అంతేకాదు నేను మిషిగన్ యూనివర్శిటీలో వున్నప్పుడు మా శాస్త్రవేత్తల బృందం ఈ మమ్మీల మీద ఎన్నో పరిశోధనలు జరిపింది. అది 1963వ సంవత్సరం. ఆ సంవత్సరంలో మమ్మీల దేహంలోని జీవకణాలు తిరిగి జీవించగలస్థితిలో వున్నట్లు కనిపెట్టాం. ఒకవేళ వాటికి హృదయస్పందన కలిగించగలిగితే ఆ మృతదేహాలు తిరిగి జీవిస్తాయన్నమాట." అన్నాడు మురళి.

ఆనాటి ఈజిప్షియన్లు మృతదేహాలను భద్రపరుచగలగడమే కాకుండా పర్వతాల వంటి పిరమిడ్లను అత్యద్భుతంగా నిర్మించగలిగారు. మరివారే భద్రపరిచిన మమ్మీలు తిరిగి జీవిస్తాయని నమ్మి వాటికోసం, ఆ దేహాలశరసనే ఆహారం, పళ్ళూ, వస్త్రాలు వంటివి ఉంచేవారు. మరి అసమాన మేధస్సుగల వారికి మరణించినవారు తిరిగి జీవించరనేపాటి సామాన్య సత్యం తెలియదా? ఆ మేధావులు మమ్మీలను భద్రపరచినమా, ఈనాటికీ వాటి దేహంలోని జీవకణాలు జీవించగలవై ఉండడం చూస్తే వారి నమ్మకానికి ఆధారం ఉందేమో ననిపిస్తుంది" అన్నాడుమురళి.

"అంటే అవి పునర్జన్మ పొందగలవా!" అన్నాడు ప్రతాప్.

"అని కాదు, పరకాయ ప్రవేశం వంటిది కావచ్చు."

"అంటే ఆత్మఉందని నీవు నమ్ముతున్నావా?"

"ఆత్మ యొక్క ఉనికిని వ్యక్తిగతంగా నేను నమ్ముతాను. దానిని లేబొరేటరీలో ప్రయోగాత్మకంగా నిరూపించలేకపోవచ్చు. కాని యోగుల మీద జరిపిన పరిశోధనల వల్ల ఆత్మ ఉందనే విశ్వాసం ప్రబలుతోంది'

"ఎలా?"

"మూడు స్థితులలో మాననదేహం చైతన్యాన్ని కోల్పోతుంది. వీటిలో మొదటిది "నిద్ర". అతి సామాన్యమైన ఈ స్థితిలో జీవచైతన్యం కేవలం ఉచ్ఛ్వాసనిశ్వాసాల ద్వారా మాత్రమే గోచరమవుతుంది. ఈ స్థితిలో పంచజ్ఞానేంద్రియాలూ ఇంచుమించు పూర్తిగా తమ శక్తిని కోల్పోతాయి.

రెండవస్థితి "మృత్యువు." ఈ స్థితిలో జీవవ్యాపారాలు పూర్తిగా, శాశ్వతంగా స్తంభించిపోతాయి.

ఇంక మూడవది, అధునిక శాస్త్రవేత్తలకు ఇంకా అంతుపట్టనిది అయిన "సమాధిస్థితి", దీనిని హిందూ యోగులు, సిద్ధులూ ప్రాచీనకాలంనుంచీ సాధిస్తూనే ఉన్నారు. సమాధి స్థితిలోనికి వెళ్ళిన వ్యక్తికి, శ్వాసప్రక్రియ, హృదయస్పందనంతోపాటు, సకల జీవవ్యాపారాలూ పూర్తిగా స్తంభించి పోతాయి. మృతదేహానికీ, సమాధిస్థితిలోని దేహానికీ ఏమీ తేడా ఉండదు. వైద్య పరిభాషలో దీనిని "క్లినికల్ డెత్" అని "ఫిజియోలాజికల్ డెత్" అనీ అంటారు అధునిక వైద్యశాస్త్రప్రకారం. ఇది మరణ స్థితే. అయితే సమాధిస్థితిలో వున్న ఈ దేహాన్ని భూస్థాపితం చేసినా, మృతదేహాలలాగా కుళ్ళిపోవడం ఉండదు. సమాధి స్థితిని సాధించిన యోగి కావాలనుకున్నప్పుడు తిరిగి సచేతనంగా బయటకు రాగలడు."

"అధునిక విజ్ఞానశాస్త్రం ఈ విషయంలో ఏమిచెప్తుంది?"

"యెగ విద్య పాశ్చాత్యుల దృష్టిని ఆకర్షించింది ఈ శతాబ్దంలోనేనని చెప్పవచ్చు. అందువల్ల యోగశాస్త్రంలో శాస్త్రీయమైన పరిశోధనలు ప్రారంభమైనది ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే. అంటే ఈ పరిశోధనలు శైశవదశలోనే ఉన్నాయన్నమాట. అయినా ఫలితాలు మాత్రం అత్యంత ఆసక్తిదాయకంగా ఉన్నాయి."

"అదేమిటో కొంచెం వివరంగా చెప్తావా?"

"చెప్తాను. మచ్చుకి కొన్ని చెప్తాను. ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో, యోగవిద్యను కొంతవరకు సాధించిన వ్యక్తులమీద పరిశోధనలు జరిగాయి. వీరు యోగస్థితిలో వున్నప్పుడు వారి దేహంలోని జీవవ్యాపారాలు క్రమేపీ వేగం కోల్పోవడాన్ని గమనించారు. అందాకా ఎందుకు మన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ రామచంద్రరావుగారి ఆధ్వర్యంలో కొంతకాలంగా ఈ రంగంలో ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. అవన్నీ ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి.'

"విదేశాలలో ఏమీ పరిశోధనలు జరగలేదా?"

"ఎందుకు లేదు. ముందు స్వదేశం సంగతి చెప్పాను. ఆ.... కాలిఫోర్నియా యూనివర్సిటీకి సంబంధించిన డాక్టర్ వెగ్నర్, మెషిగన్ మెడికల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ బగాచి అనే శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేశారు, అలాగే జపాన్‌లోని టోక్యోయూనివర్శిటీలో, బౌద్ధులైన జెన్ సన్యాసుల మీద ప్రయోగాలు జరిగాయి. వీటన్నిటిలోనూ యోగస్థితిలో వున్నప్పుడు దేహంలో ప్రాణవాయువు వినియోగం 20శాతం తగ్గినట్లు తెలిసింది. అలాగే ఎలక్ట్రోఎన్‌సెఫెలోగ్రాఫ్ యంత్రం ద్వారా, అట్టి వ్యక్తులు అవ్యక్తమైన మానసిక ప్రశాంతస్థితిలో వున్నట్లుకూడా అవగతమయింది".

"అయితే ఈ రోజుల్లో కూడా యోగులున్నారన్నమాట."

"ఉన్నారు. కాని సమాధి స్థితిలోకి పరిపూర్ణంగా వెళ్ళగలవారు చాలా అరుదుగా ఉన్నారు. ఉదాహరణకి తపోవనానికి చెందిన జ్ఞానానందయోగి , రామానందయోగి అట్టివారే.

"యోగులందరూ భారతీయులు కావడం విశేషం."

"సహజంగా అంతే. ఎందుకంటే యోగవిద్యకి జన్మభూమి మనదేశం. అయితే పూర్వకాలంలో మనయోగులను పోలినట్టి వారు విదేశాలలో కూడా కొందరు లేకపోలేదు. గ్రీకు శాస్త్రవేత్త పైథాగరస్

భారతదేశంలో ఎన్నోవిద్యలు అభ్యసించాడు. ఆయన అసలుపేరు "ప్రథగుప్త". యోగవిద్యలో ఈయన నిష్ణాతుడు. ఆత్మ, పునర్జన్మ, పరకాయ ప్రవేశం వంటి వాటిని ఆయన నమ్మి ప్రచారం చేశాడు. యూరపుకి చెందినవారైన నికోలస్ సెంట్ జర్మైన్, అపోలోనియస్ ఆఫ్ టాన్యా, పార్సెల్యస్ వంటి వారిని "మెన్ ఆఫ్ మిస్టరీ" అని పిలిచేవారు. వీరంతా 1400- 1700 సంవత్సరాల మధ్య జీవించినవారు.

"నువ్వు చెప్తుంటే జ్ఞాపకం వస్తోంది. ఈ మధ్య ఒక వ్యాసం చదివాను. అమెరికాలోని హార్వర్ట్ మెడికల్ స్కూల్‌లో జరిపిన పరిశోశనలు ఎన్నో విశేషాలను వెల్లడిచేశాయట. ఆ వివరాలు నాకంత జ్ఞాపకం లేదు. "

"అవును. ఆ విషయము నేను చెప్దామనుకున్నాను కాని మరిచిపోయాను.

"ఈ సంస్థలో ధ్యానంలో వున్న యోగులమీద పరీక్షలు జరిపారు. ఆ స్థితిలో వారి చర్మపు నిరోధకశక్తి పెరిగింది. దీనర్థం ఆత్రుతలేని ప్రశాంత స్థితిలోకి వెళ్ళడమన్నమాట. అలాగే వారి మస్తిష్కతరంగాలవల్ల కూడా వారు మానసిక ప్రశాంతతతో ఉన్నట్లు ధృవపడింది. ఇదికాక వారిరక్తంలోని లాక్టేట్ శాతం త్వరత్వరగా పడిపోయింది. అంటే శ్వాసక్రియ బాగా తగ్గిందన్న మాట. వీరి చర్మ అనిరోధనశక్తికీ, మమ్మీల చర్మ నిరోధకశక్తికీ ఎంతో స్వామ్యం ఉంది."

"అంటే ఈ మమ్మీలు సమాధి స్థితిలో వున్న యోగులు కాదుకదా?'

"సరిగ్గా నా ఆలోచనే నీకూ వచ్చింది. నీకూ నాకే కాదు. తార్కికంగా ఆలోచించే ఏవ్యక్తికైనా ఇదే అనుమానం వస్తుంది. నిజానికి మహామేధావులైన ఈజిప్షియన్లకు, పంచభూతాల్లో కలిసిపోయే మృతదేహాలను భద్రపరచవలసిన అవసరం లేదు, అందుకోసం పిరమిడ్ల వంటి బృహన్నిర్మాణాల అవసరంలేదు. అసలు ఈ పిరమిడ్ల నిర్మాణం గురించి పురాతత్త్వశాస్త్రవేత్తలు కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదిస్తున్నారు."

"ఏమిటవి?"

"ఇతర నక్షత్రమండల వాసులు వేల సంవత్సరాల క్రిందట భూమి మీదకువచ్చి పిరమిడ్ల వంటి బృహన్నిర్మాణాలను కావించారు అని. ఈ వాదనకు బలమైన సాక్ష్యాధారాలున్నాయి. పిరమిడ్ల యొక్క కొలతల నిష్పత్తి సూర్యునికీ, గ్రహాలమధ్యగల దూరపు నిష్పత్తికి సరిగ్గా సరిపోతోంది. అంతేకాదు, పిరమిడ్ల మీద చెక్కిన చిత్రాలలో అంతరిక్షనౌకలు, శిరస్త్రాణాలు ధరించిన అంతరిక్షయాత్రికులు వంటి చిత్రాలున్నాయి."

"విచిత్రంగా ఉందే." అన్నాడు ప్రతాప్ ఆశ్చర్యపోతూ.

"అంతేకాదు. వారు ఎక్కడనుంచి వచ్చినదీ, ఖగోళచిత్రాలద్వారా సూచించారు. ఈ సూచనల ప్రకారం వారు ప్లియెడ్స్ (కృత్తిక) నక్షత్రమండలానికి చెందిన ఏదో గ్రహవాసులై ఉండాలి. ఈ నక్షత్రమండలం మనకి సుమారు ఐదు కాంతి సంవత్సరాల దూరంలో ఉంది." అందుకే కావచ్చు మనవారు తిథిని కృత్తికా నక్షత్రంపైకి వచ్చిన సమయంబట్టి గణిస్తారు.

"అయ్య బాబోయ్. అంటే సెకనుకి లక్షాఎనభైయారు వేల మైళ్ళ వేగంతో ప్రయోగించే కాంతికే అక్కడనుంచి ఇక్కడికి రావడానికి ఐదుసంవత్సరాలు పడ్తుందన్నమాట. అటువంటిది గంటకి కొన్నివేల మైళ్ళ వేగంతో ప్రయాణించే మన అంతరిక్ష నౌకలు ప్రయాణించడానికి ఎన్నివేల సంవత్సరాలు పడ్తుంది.

స్వరూపమే మారిపోతుంది".

"అప్పుడు నిరుద్యోగ సమస్య ఇంకా ఎక్కువై అంతర్యుద్ధ పరిస్థితులకు దారితీస్తుందేమో!" సభికులలోంచి ఎవరో గట్టిగా అరిచారు.

అధ్యక్షులవారు బల్లమీద చేతితో చరిచి "సైలెన్స్ ప్లీజ్" అని గట్టిగా అన్నారు.

"అని ఎందుకనుకోవాలి. లెటస్ బి అప్టిమిస్టిక్. వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చినప్పుడల్లా ఈ భయం ఏర్పడుతూనే ఉంది. కాని ఊహించినంత ప్రమాణంలో ప్రమాదం ఎప్పుడూ ఏర్పడలేదని చరిత్ర చెప్తోంది. ఈ విషయం కూడా అంతే. అప్పటికి అనేక రంగాల్లో ఉద్యోగావకాశాలు కలగవచ్చు" అన్నాడు మదన్.

ఇంతలో మరో ప్రశ్న కాగితం అధ్యక్షులవారికి అందింది.

దానిని తీసుకుంటూ ఆయన "సమయం మించిపోతోంది. అందువల్ల ఈ ఒక్క ప్రశ్నను మాత్రం డాక్టర్ మదన్‌కి అందజేస్తున్నాను. అటు తర్వాత వేరే ప్రశ్నలు తీసుకోవడం జరగదు. దయచేసి ఇంక పంపవద్దని మనవి" అంటూ ఆ కాగితాన్ని మదన్‌కి అందించారు.

"కంప్యూటర్‌లకు స్వయం బుద్ధిలేదన్నారు. రోబోలు కంప్యూటర్ల నియంత్రణలోనే నడుస్తాయన్నారు. బాగుంది. మరి జపాన్‌లో కనీసం ఐదు కేసులలో రోబోలు అకస్మాత్తుగావచ్చి కొందరిని తమ ఉక్కు పిడికిలితో నొక్కివేసి చంపివేశాయని పేపర్లలో చదివాం. ఇదెలా సాధ్యం" ఇదీ ప్రశ్న.

ఒక్కక్షణం మౌనంగా ఉండిపోయాడు మదన్.

ఆ తర్వాత బుర్ర గోక్కుంటూ-"వెల్. ఇది చాలా క్లిష్టమైన ప్రశ్న. ఈ వార్తలు నేనూ పేపర్లలో చదివాను. సాధారణంగా ఇలా జరగడానికి అవకాశం లేదు కాని జరిగింది. ఫీడింగ్‌లో లోటుందేమో చెప్పలేను. నిజానికి ఫీడింగ్‌లో లోపం ఉన్నా వెంటనే తెలియజేయడమో, ఆటో కరెక్షన్ చేసుకోవడమో జరిగే అవకాశం ఉంటుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలిస్తేనే కాని నేనేమీ చెప్పలేను. అయితే ఈ సంఘటనలు కంప్యూటర్ నియంత్రణ మరింత నిర్దుష్టంగా ఉండాలన్న వాస్తవాన్ని గుర్తుచేస్తూ, మనకి తెలియని ఊహించని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరిస్తున్నాయి. ఇంతకు మించి నేనేమి ప్రస్తుతం చెప్పలేను" అన్నాడు.

ఆ తర్వాత కంప్యూటర్‌లను గురించి ఆసక్తికరమైన విశేషాలు. సమీప భవిష్యత్తులో కంప్యూటర్ ప్రపంచ స్వరూపం గురించీ, మనదేశంలో ఈ రంగంలో జరుగుతుండిన కృషిని గురించీ, అందరికీ అర్థమయ్యే భాషలో, ఎంతో ఆసక్తికరంగా చెప్పి తన ఉపన్యాసాన్ని ముగించాడు డాక్టర్ మదన్.

ఆ వార్షిక సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

* * * *

డాక్టర్ మదన్‌కి కార్లో ఇంటికి వెళ్తున్నంత సేపూ, ఇంటికి వెళ్ళాక కూడా ఆ చివరి ప్రశ్నే మనసుని వెంటాడసాగింది.

నిజమే. పేపర్లలో ఆ వార్తను తానూ చదివాడు. కంప్యూటర్ గుట్టుమట్టును క్షుణ్ణంగా ఎరిగిన తనకు, ఆ విధంగా జరగడం అసంభవమనే అనిపిస్తోంది. కాని జరిగింది. ఇదెలా సాధ్యం?

పాత పత్రికలను వెతికి ఆ న్యూస్‌వున్న పేపర్లని బయటకు లాగాడు. సుమారు రెండు నెలల క్రితం వచ్చిన వార్త అది.

జపాన్‌లో ఒక ప్రముఖ కంప్యూటర్ కంపెనీలో ఈ ఘోరం జరిగిందట. ఒక సూపర్ వైజర్ ఫ్యాక్టరీలోని యంత్రాలను తనిఖీచేస్తుండగా ఉన్నట్లుండి ఒక రోబో వెనకపాటుగా వచ్చి ఆ సూపర్‌వైజర్‌ని రెండు ఇనుప చేతులతోనూ చుట్టేసి ధృతరాష్ట్రుడి కౌగిలిలాగా ఊపిరాడకుండా నొక్కేసిందట.

ఆ సూపర్‌వైజర్ ఎంత ప్రయత్నించినా ఆ ఉక్కు కౌగిలినుంచి తప్పించుకోలేక గిలగిల కొట్టుకుంటూ ప్రాణాలు వదిలాడట. ఇటువంటివే మరో నాలుగు కేసులు కూడా ఆ దేశంలోనే జరిగాయట. ఈ విధంగా జరగడానికి కారణాలు శాస్త్ర వేత్తలకి అంతుపట్టలేదట. ఇంతకు మించి వేరే వివరాలేవీ ఆ వార్తలో లేవు. ఇవన్నీ ఇంతకుముందు చదివిన వార్తలే. అయితే అప్పుడు వాటిని అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఏదో జనరల్‌గా చదివాడంతే. ఇప్పుడు ప్రత్యేకంగా చదివితే వేరేమైనా విశేషాలు కనిపిస్తాయేమోననుకున్నాడు కాని అటువంటిదేమీ లేకపోవడంతో నిరాశ అయింది.

ఇంతలో మరుసటి నెలలోనే తనకి జపాన్ టూర్ ఉన్న విషయం జ్ఞప్తికి వచ్చింది. అక్కడ కంప్యూటర్ సంస్థలో ఉన్న ఉద్దండులందరూ తనకి పరిచయం ఉన్నవారే. ఇప్పటికి వారు ఈ విషయమై పరిశోధించి అసలు కారణాన్ని కనుగొని ఉండవచ్చు; లేదా తాను వారితో జరిపే చర్చలలో ఏదైనా ఫలితం ఉండవచ్చు.

అప్పటికి ఆ ఆలోచనకు ఫుల్‌స్టాప్ పెట్టి వేరే పనులలో నిమగ్నమయ్యాడు డాక్టర్ మదన్

* * * *

డాక్టర్ మదన్ జపాన్ వెళ్ళాడు మరుసటి నెలలోనే. అక్కడ అంతకు ముందు తాను పనిచేసిన కంపెనీ గెస్ట్‌హౌస్‌లో దిగాడు. ఆయనకి అఫీషియల్‌గా పని ఉన్నది ప్రధానంగా ఆ కంపెనీలోనే.

తాను వచ్చిన పనిలో చాలా భాగం పూర్తి అయింది.

ఆ మధ్యాహ్నం కంపెనీలోని చీఫ్ కంప్యూటర్ ఎడ్వయిజరీ సకినోవాని తన గెస్ట్‌హౌస్‌కి రమ్మని పిలిచాడు.

ఇద్దరూ సోఫాలలో కూర్చున్నారు.

బాయ్ చాయ్ తీసుకువచ్చాడు.

అది త్రాగాక సకినోవా పైప్ ముట్టించాడు.

డాక్టర్ మదన్ సిగరెట్ అంటించాడు.

"చెప్పండి డాక్టర్ మదన్. హౌడూయూ ఫీల్ ఇన్ ఇండియా" అని అడిగాడు సకినోవా.

"ఓ. నాచురల్లీ వెరీ హేపీ. ఆఫ్టరాల్ ఇటీజ్ మై మదర్ లాండ్" అన్నాడు మదన్.

"ఓ. నాట్ దట్...ఐమీన్ యువర్ న్యూ ఎసైన్‌మెంట్".

"అదా. క్వైట్ ఇంటరెస్టింగ్ ఆఫ్‌కోర్స్. ఇక్కడవున్న సదుపాయాలూ ఫ్రీడం అక్కడలేవనుకోండి.

అయినా నాకు జాబ్ శాటిస్‌ఫాక్షన్ ఉంది. నిజాయితీతో, కష్టించి పనిచేసే సైంటిస్ట్‌లు నా కింద చాలామందే ఉన్నారు.''

"అది సరే. డాక్టర్ సకినోవా.. మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. రెండు నెలల క్రితం పేపర్లలో ఒక న్యూస్ చదివాను. జపాన్లో ఐదు కేసులలో రోబోలు ఏ కారణం లేకుండానే ఐదుగురు మనుష్యుల్ని తమ ఉక్కు చేతులతో నొక్కేసి చంపివేశాయట. ఇది ఎలా జరిగిందో, ఆ వివరాలేమిటో చెప్తారా?''

"ఓ. సో యూ ఆల్సో న్యూ ఎబౌట్ ఇట్. వీటిలో లేటెస్ట్ కేసు జరిగింది మన కంపెనీలోనే. మీకు తెలుసుగా ప్రొఫెసర్ మికిహిటో. మీరు ఇక్కడున్నప్పుడు మీకు అసిస్టెంట్‌గా ఉండేవాడు. ఆయన ఒక రోజున మెషినరీ చెక్ చేస్తున్న సమయంలో వెనకాల నుంచి రోబో వచ్చి ఆయన్ని గట్టిగా ఇనుప హస్తాలతో నొక్కివేసింది. పూర్‌ఫెలో హి బికేమ్ ది విక్టిమ్'' అన్నాడు సకినోవా నిట్టూరుస్తూ.

"అరే. ఈ ఘోరం జరిగింది మికిహిటోకా! వాట్ ఎ పిటీ. హి వజ్ ఎ బ్రైట్ ఛాప్'' అన్నాడు డాక్టర్ మదన్.

"ఈ కేసుని థరోగా ఇన్‌వెస్టిగేట్ చేశాం. కాని ఏమీ క్లూ దొరకలేదు. ఇటీజ్ స్టిల్ ఎ మిస్టరీ'' అన్నాడు సకినోవా.

"ఇటీజ్ స్ట్రేంజ్. మికిహిటో మీద ఎవరికైనా పగ ఉండి రోబో ఆకారంతో వచ్చి ఈ పని చేసి ఉండవచ్చుగా. అఫ్‌కోర్స్. ఇది చాలా సిల్లీ ప్రశ్న అనిపించవచ్చు. కాని ఈ పాజిబిలిటీని కూడా రూల్ ఔట్ చేద్దామని'' అని అడిగాడు మదన్ కొంచెం మొహమాటపడుతూ.

సకినోవా చిరునవ్వు నవ్వాడు.

"ఆ సిల్లీ డౌట్ మాకు కూడా వచ్చింది. కాని అటువంటిదేమీ జరగలేదు. ఎందుకంటే రోబో పట్టుకోగానే ఆ పట్టు నుంచి విడిపించుకోవాలని గింజుకుంటూ భయంకరంగా కేకలు వేశాడట మికిహిటో. ఆ సమయానికి అక్కడ ముగ్గురు నలుగురు కంటే ఎక్కువమంది లేరు. మీకు తెలుసుకదా. రోబోట్‌లు వచ్చాక ఫ్యాక్టరీలలో వర్కర్ల సంఖ్య బాగా తగ్గిపోయిందని. వాళ్ళు పరుగుపరుగున వెళ్ళి ఆయన్ని రక్షించాలని చూశారు. కాని వాళ్ళు కూడా ఆ పట్టు విడిపించలేకపోయారు. పూర్‌ఫెలో. వాళ్ళ కళ్ళముందే చనిపోయాడు. ఆ తర్వాత రిమోట్ కంట్రోల్ ఆఫ్ చేశాకే రోబో పట్టు విడివడింది. రోబోట్‌ని ఓపెన్ చేసికూడా పరీక్షించారు. కాని ఏమీ అంతుపట్టలేదు''.

"మైగాడ్! ఎంత దారుణం! మరి మిగిలినవారి సంగతేమిటి?''

"ఈ విషయాలలో ఎంక్వయిరీ చేయడానికి జపాన్ ప్రభుత్వం త్రీమెన్ కమిటీని నియమించింది. దానికి ఛైర్మన్ నేనే. మేము ఈ ఐదు కేసుల్నీ క్షుణ్ణంగా పరిశీలించి రిపోర్టు తయారుచేశాం''

"ఏమని? మీ ఫైండింగ్ ఏమిటి?'' ఆత్రంగా అడిగాడు డాక్టర్ మదన్.

"నథింగ్. ఉయ్‌కుడ్ నాట్ కం టు ఎనీ కంక్లూజన్. అందుకే అన్‌సాల్వ్‌డ్ మిస్టరీగా రిపోర్టు ఇచ్చాం. ఆ రిపోర్ట్ నా దగ్గర ఉంది. ఇప్పుడే తీసుకువచ్చి మీకిస్తాను. మీరూ లీజర్లీగా చదవండి. మీకేమైనా

ళ్లు దొరుకుతుందేమో" అంటూ లేచాడు సకినోవా.

మరి కొంచెం సేపట్లో ఆ రిపోర్టు ఇచ్చి వెళ్ళిపోయాడు.

* * * *

ఆరోజు రాత్రి నిద్రకూడా పోకుండా ఆ రిపోర్టును చాలా శ్రద్ధగా చదివాడు డాక్టర్ మదన్. అనుమానం వచ్చిన చోట పదేపదే చదివాడు. విశేషమేమిటంటే ఈ ఐదు సందర్భాలలో కూడా మరణాలు కాదు కాదు రోబోట్‌లు చేసిన హత్యలు జపాన్ కాలమానం ప్రకారం సరిగ్గా మధ్యాహ్నం పన్నెండు గంటలకు జరిగాయి. ఇవన్నీ కాకతాళీయం అనుకోవాలా? అలా అనిపించలేదు మదన్‌కి. ఇంతటి ముఖ్యమైన అంశం గురించి రిపోర్టులో ఎక్కడా ప్రస్థావన లేదు. సకినోవా వంటి మేధావి ఇంతటి ముఖ్యమైన విషయాన్ని గుర్తించలేదా? గుర్తించినా దానికేమీ ప్రాముఖ్యం లేదనుకున్నాడా? లేక దాని విషయం మరిచిపోయాడా?

జపాన్ ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీలలో ప్రతిరోజూ ఆటోమాటిక్ మెషీన్ల పీరియాడిక్ చెకింగ్ ఉంటుంది. దాని ప్రకారం ప్రతిరోజూ మధ్యాహ్నం ఇన్‌ఛార్జి సైంటిస్టులు ప్రతిరోజూ 12 గంటలలోగా అలాగే మరి కొన్ని నిర్ధేశిత సమయాలకూ మెషీన్లను చెక్ చేస్తారు. అవి సరిగా ఉన్నాయని ధ్రువపరుచుకున్న తర్వాత ఆపై అజమాయిషీని రోబోలకు అప్పజెప్తారు. రిపోర్టులో ప్రత్యేకించి ఆలోచించవలసిన వేరే అంశాలేమీ కనిపించలేదు.

ఇంక రోబో చేతుల్లో మరణించిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాడు డాక్టర్ మదన్. ఇవన్నీ కూడా కేవలం జపాన్‌లోనే తప్ప వేరెక్కడా జరగకపోవడం ఆశ్చర్యపరచింది.

ఆ ఐదుగురూ మొకిహిటో సహా అందరూ జపాన్‌లో మంచి పేరు, ప్రఖ్యాతులున్న శాస్త్రవేత్తలే. ఒక విధంగా చెప్పాలంటే ఎలక్ట్రానిక్స్ రంగం ఇంతవేగంగా ఇంత అద్భుతంగా ప్రగతిని సాధించిందంటే అందులో వారి పాత్ర ఎంతైనా ఉంది. ఐదుగురూ ఐదు ప్రముఖ సంస్థల్లో పనిచేస్తున్నవారే. వారి కృషి నోబెల్ బహుమతి పొందడానికి అర్హమైన స్థాయిలో ఉంది.

నిజానికి ఆ సంవత్సరం బహుమతి ఆ ఐదుగురిలో ఒకరికి బహుశా మికిహిటోకి వస్తుందన్న విశ్వాసం చాలామందికి ఉంది. ఎందుకంటే మైక్రోవేవ్ ట్రాన్స్‌మిషన్‌లోనూ డిజిటల్ టెలివిజన్ టెలిఫోన్ రూపకల్పనలోనూ అయన చేసిన కృషి ఆయా రంగాల్లో విప్లవాన్ని తీసుకువచ్చింది. అటువంటి మహామేధావులు దుర్మరణం పొందడం చాలా విచారించవలసిన విషయం. సకినోవా కూడా తక్కువవాడు కాదు. అయన కృషికూడా నోబెల్ బహుమతి పొందదగిన స్థాయిలోనే ఉన్నా మొకిహిటో కృషితో పోలిస్తే తక్కువ. పైగా సకినోవా పరిశోధనలు యంత్రాల సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని మెరుగుపరచేవిగా వుంటే మికిహిటో పరిశోధనలు ప్రజా బాహుళ్యానికి ఎన్నో సౌకర్యాలు కలగజేసేవిగా ఉంటాయి. అయనకి బహుశ ఈ సంవత్సరంకాని పై సంవత్సరంకాని నోబెల్ బహుమతి రావచ్చు. నిజానికి ఇంతకు ముందే వస్తుందని ఆశించారు. కాని ఏ కారణం చేతనో రాలేదు.

మళ్ళీ ఆ రిపోర్టును తీసి శ్రద్ధగా చూడసాగాడు డాక్టర్ మదన్.

ఐదుగురూ కూడా మధ్యాహ్నం 12 గంటలకే చచ్చిపోవడంలోనే అసలు రహస్యం ఇమిడి ఉందనిపించింది. అది ఏమై ఉంటుందా అని తీవ్రంగా ఆలోచిస్తున్న మదన్ మనస్సులో మరో ఆలోచన